
**కథ**

## "అమ్మా, రేపు విజయవాడలో రవికి నిశ్చితార్థం. రాత్రి ట్రైనుకి రిజర్వేషన్ చేయించుకుని వచ్చాను" అన్నాడు కృష్ణ ఆనందంగా.

## "రవికి నిశ్చితార్థం కనుక ఆ ఆనందమా? లేక సునందను చూడబోతున్నందుకా?" సరోజ అడిగింది.

''రెండు కారణాల వల్ల. అవ ్మ రాత్రి ట్రైనులో తినడానికి చపాతీలు ట్టివ్వు'' అన్నాడు.

కృష్ణకు ఈమధ్యనే విజయవాడ ుండి ఓ సంబంధం వచ్చింది. అమ్మాయి పేర సునంద. బ్యాంకులో పనిచేస్తూంది. త్వరలో పెళ్లిచూ



పులు ఏర్పాటు చేయాలని పెద్దలు ఁ ుకుంటు న్నారు.

'నిశ్చితార్థం ఉదయం పది గం లకు ఓ గుడిలో చేస్తున్నారు. తను విజ వాడలో ఎక్కడ దిగడం? పెళ్లికూతురి ఇం దిగడం బాగుండదు. హోటల్‌లో దిగడమే మంచిది' ఇలా ఆలోచిస్తున్న కృష్ణకు తన హితుడు శేఖర్ గుర్తుకొచ్చాడు.

శేఖర్ విజయవాడలో మెడికల్ రి ెజెంటేటి వ్‌గా పనిచేస్తున్నాడు. ఈమధ్య క ్ఫరెన్స్‌కని హైదరాబాద్ వచ్చాడు. అప్పుడు న మరో ఫ్రెండ్ ద్వారా పరిచయమయ్యాడు. ఒమ అభి రుచులు కలవడం వల్ల ఇద్దరూ మం స్నేహితు లయిపోయారు. విజయవాడ వస్తే తనింటికి తప్పకుండా రావాలని మాట తీసుక ్నాడు.

అయితే శేఖర్‌ది క్యాంపుల ుద్యోగం. ముందుగా కనుక్కొంటే మంచిదని తని విజి టింగ్ కార్డ్‌లో ఫోన్ నెంబరు చూ డయల్ చేశాడు. అదృష్టవశాత్తూ శేఖర్ విజం వాడలోనే వున్నాడు. కృష్ణ వస్తున్నట్లు తెలిసి ా ఆనం దించాడు. స్టేషన్‌కు వచ్చి రిసీవ్ చేసు ంటానని చెప్పాడు.

ఆ రాత్రి ట్రైనులో, సరిగా నిద్ర పట్టలేదు కృష్ణకి. సునందను చూడబోతున్నా ్ ఎగ్జయి ట్‌మెంట్ అతనికి నిద్రను దూర చేసింది. పర్సులో తన తల్లిదండ్రులకు తెం ుకుండా దాచుకున్న సునంద ఫోటో తీసి ాశాడు.

'తామిద్దరిది ముచ్చటైన జంట అవుతుంది' అనుకున్నాడు తృప్తిగా.

ట్రైను విజయవాడ చేరగానే శేఖర్ కోసం చూశాడు. ఎంతసేపటికీ అతను కనబడలేదు. స్టేషను దాదాపు ఖాళీ అయ్యాక దూరంగా బెంచీపై కూర్చొని వున్న అమ్మాయి అతనివైపే చూసాగింది. పదహారణాల తెలుగు పడుచులా లంగా, ఓణీతో అందంగా వుందామె. కృష్ణను సమీపించి ''కృష్ణ అంటే మీరేనా?'' అంది. అవు నన్నట్టు తలూపాడు.

''నేను శేఖర్ చెల్లెల్ని. నా పేరు పద్మజ. రాత్రి అనుకోకుండా అన్నయ్య వాళ్ల మేనేజరు వచ్చారు. ఇద్దరూ ఎక్కడికో అర్జెంటుగా వెళ్లారు. మధ్యాహ్నానికల్లా వచ్చేస్తాడు, మీకు సారీ చెప్పమన్నాడు'' అంది పద్మజ.

''ఫర్వాలేదు. అందులో అతని తప్పే ముంది''

''ఇంటికి వెళదామా?''

''ఎందుకండీ. నేను ఏదైనా హోటల్‌లో దిగు తానులెండి''

''భలేవారే. మిమ్మల్ని హోటల్‌కు పంపడా నికా నేను ఇంత దూరం వచ్చింది. రండి'' అంటూ స్టేషను వెలుపలకు దారి తీసింది. తప్ప దన్నట్టు ఆమెను అనుసరించాడు కృష్ణ. ఆమె స్కూటీ స్టాండు తీసి స్టార్ట్ చేసి ''కూర్చోండి'' అంది. కృష్ణకు అలా ఆడపిల్ల వెనుక పిలియన్ రైడర్‌లా కూర్చోవడం సిగ్గుగా అన్పించి ఇబ్బం దిగా చూశాడామె వైపు.

''ఫర్వాలేదు కూర్చోండి. మీకు రూటు తెలియదు కనుక నేను డ్రైవ్ చేస్తున్నాను. మీకు ఇబ్బంది అనిపిస్తే మీరే డ్రైవ్ చేయండి.''

''ఫర్వాలేదు. మీరే డ్రైవ్ చేయండి'' అంటూ ఆమె వెనుక కూర్చున్నాడు బ్యాగ్ తామి ద్దరి మధ్యలో పెట్టి.

ఇల్లు చేరగానే తన తల్లిదండ్రులను కృష్ణకు పరిచయం చేసింది పద్మజ. వాళ్లు కృష్ణతో సర దాగా మాట్లాడారు. ఇల్లు చాలా అందంగా వుంది. 'వీళ్లు మంచి అభిరుచిగలవాళ్లు' అనుకు న్నాడు మనసులో.

పద్మజ కృష్ణకు శేఖర్ గది చూపించి ''ఇది అన్నయ్య గది. మీరు ఈ గదినే వాడుకోవచ్చు. ముందు కాఫీ తెస్తాను. ఆ తర్వాత స్నానం చేద్దు రుగాని'' అంటూ వెళ్లిపోయింది. అతనికి మన సంతా ఎగ్జయిటింగ్‌గా వుంది. ఒక అందమైన అమ్మాయి, అదీ ఇదివరకు ముఖపరిచయం కూడా లేని అమ్మాయి తనంటే ఇంట్రెస్టు చూపించడం, తన పనులు చేయడం అతనికి ఎంతో ఆనందాన్నిచ్చింది.

కాఫీ తెచ్చి ఇస్తూ ''ట్రైనులో బాగా నిద్ర పట్టిందా?'' అని అడిగింది.

''ఉహూ'' అంటూ తల అడ్డంగా ఊపాడు.

''అదేం?''

''ఆలోచనలతో నిద్ర పట్టలేదు''

''మీరు ఫంక్షన్‌కు వెళ్లి వచ్చి కాసేపు హాయిగా నిద్రపోండి. ఈలోగా అన్నయ్య వచ్చేస్తాడు.''

ఆమె మాటల్లో అభిమానం గమనించి ''మీ అన్నయ్య చాలా అదృష్టవంతుడు'' అన్నాడు.

''ఎందుకు?''

''ఇంత మంచి చెల్లెలున్నందుకు''

''కాఫీకే ఇంతలా పొగిడేస్తున్నారు. ఇక భోంచేశారంటే నా మంచితనం గురించి కవి త్వాలే రాసేలా వున్నారు'' అంటూ ఖాళీ కప్పు తీసుకొని వెళ్లిపోయింది.

'నిజం పద్మజా. మీతో మరో నాలుగు రోజు లుంటే కవిత్వాలేం ఖర్మ. కావ్యాలే రాయగలను' అనుకున్నాడు.

టిఫిన్ తింటూ ''మీరేం చేస్తున్నారు?'' అని అడిగాడు పద్మజని.

''టీచరుగా పనిచేస్తున్నాను ఓ కాన్వెం టులో''

''ఐసీ. బాగా పే చేస్తారా మీ స్కూల్లో''

పద్మజ తల్లి అందుకుంటూ ''ఎంత, నెలంతా కష్టపడితే పదిహేను వందలు ఇస్తారు. సంవత్సరానికి పదిరోజులు లీవులుంటాయి. ఆ పదిహేను వందల జీతం కోసం ఇది పగలు తొమ్మిది నుంచి సాయంత్రం అయిదు దాకా నిల బడి పాఠాలు చెప్పి, నోట్స్ కరెక్షను చేసి, టెస్టులు పెట్టి అలసిపోతూంటుంది. అయినా ఆ ఉద్యో గాన్ని వదలమంటే వదలదు'' అంది.

''నాకు టీచరు జాబ్ చాలా ఇష్టం. అందుకే ఇంకో మంచి జాబ్ వచ్చేంతవరకు దీన్ని వద లను'' అంది పద్మజ దృఢంగా.

''నిజమే. తనకు ఆ ఉద్యోగ ంటే ఎంత ఇష్టమో అంతే కమిట్‌మెంట్‌తో చేస్తుంది. ఒక్కరోజు కూడా స్కూలుకు లేట గా వెళ్లదు. పిల్లలకు పాఠాలు అర్థమవడం క ం ఎంత శ్రమైనా పడుతుంది. ఇంట్లో కూ ఆ పిల్లల గురించే ఆలోచన. అయితే అంత క్కువ జీతా నికి అంత కష్టపడనక్కరలేదు అని నంటాను. ఈమె పనిని చూసి జీతం పెంచాల ఆలోచన స్కూలు మేనేజ్‌మెంట్‌కు రాదు అన్నాడు పద్మజ తండ్రి.

''మీరు చెప్పండి. కష్టపడి పాదించిన డబ్బు మనకు ఎంత ఆనందాన్ని ంది. అది వెయ్యి కానీండి. పదివేలు కా డి. మన డ్యూటీ మనం చేశామన్న తృప్తి ఎ త హాయిని స్తుంది? నా స్టూడెంట్స్ నా దగ్గరికి చ్చి మేడమ్ నాకు డిస్టింక్షన్ వచ్చింది. నేను స లు ఫస్టు వచ్చాను అని చెప్తూంటే ఎం గర్వంగా వుంటుంది. ఆ ఆనందం ఇం్ వుంటే వస్తుందా చెప్పండి'' అంది పద్మజ.

''నిజమే. అన్ని దానాల్లోకి విద్యా దానం గొప్ప దని అంటారు. మీ అమ్మాయి తం పోగా మిగతా కష్టాన్ని విద్యాదానంగా భావి ండి. పైగా చిత్తశుద్ధితో తమ కర్తవ్యం నిర్వర్తి వేవారికి ఆ భగవంతుడి సహాయం ఎప్పుడూ ంటుంది'' అన్నాడు కృష్ణ.

టిఫిన్ తిన్న తర్వాత నిశ్చి ర్థానికి వెళ్లి సాయంత్రం తిరిగొచ్చాడు కృష్ణ. టికి శేఖర్ కూడా వచ్చి వున్నాడు. స్నేహితు ద్వరయా కనక దుర్గమ్మ గుడికెళ్లి, అక్కడ్నుంచీ కాశం బ్యారే జీకెళ్లి రాత్రి ఎనిమిది గంటలకు ఇ చేరారు.

రాత్రి భోజనాలయ్యాక మేడ న కూర్చు న్నారు కృష్ణ, శేఖర్.

''రేపు మీ ప్రోగ్రాం ఏమిటి? శేఖర్ అడి గాడు.

సునంద విషయం చెప్పి మ సటి రోజు ఆమెను కలవబోతున్నట్లు చెప్పాడ కృష్ణ.

''వెరీగుడ్. ఆల్ ద బెస్ట్'' న్నాడు శేఖర్ ఆనందంగా.

''మరి మీ పెళ్ళి''

''ముందు మా పద్మజ పెళ్లి తర్వాతే నా పెళ్ళి''

''మీ చెల్లెలి విషయంలో మీ బెంగే అక్క ర్లేదు. ఎవరైనా కళ్ళకద్దుకొని చేసు ంటారు''

''కళ్ళకు అద్దుకోనక్కర్లేదు. పె చేసుకుంటే చాలు'' అన్నాడు శేఖర్ నవ్వుతూ.

''ఎలాంటి వరుడు కావాలను ంటున్నారు మీ చెల్లెలికి''

''మంచి ఉద్యోగం, మంచి కుటుంబం, మంచి గుణం, ఇంతకంటే కోరం అత్యాశే



అవుతుంది''

''మరి మీ చెల్లెలి అభిప్రాయం కనుక్కొ న్నారా''

''పద్మజ మేం ఎవరిని చేసుకోమంటే అతన్ని చేసుకుంటుంది. అలాని మా అభిప్రాయం ఆమె మీద రుద్దం. తనకు నచ్చకపోతే బలవంతం ఉండదు మానుంచి''

''గుడ్. క్రమశిక్షణ ఉన్న కుటుంబంలో అపార్థాలు, కలతలు రావు అని మీ కుటుంబం ఋజువు చేస్తుంది'' అన్నాడు కృష్ణ.

''థాంక్యూ'' అన్నాడు శేఖర్.

★ ★ ★

మరుసటి రోజు బ్యాంకులో సునందని కలవ డానికి వెళ్ళాడు కృష్ణ. అటెండరు చూపిస్తే వెళ్ళి పరిచయం చేసుకున్నాడు.

''నా పేరు కృష్ణకుమార్. హైదరాబాదు నుంచి వచ్చాను''

''అలాగా. కూర్చోండి'' అంటూ కుర్చీ చూపింది. ఆమె ముఖంలో సిగ్గు గమనించాడు కృష్ణ. 'ఏ ఆడపిల్లైనా పెళ్ళి కొడుకును పెళ్ళిచూపుల్లో సిగ్గుసిగ్గుగా చూస్తుంది. అటువంటిది తను డైరెక్ట్‌గా ఆమె ఆఫీసుకే వచ్చేసి ఆమె ఎదురుగా నిలబడితే మరి సిగ్గుపడదూ' అనుకొన్నాడు.

''మీరు ఎక్కడ దిగారు?''

'' మా స్నేహితుని యింట్లో దిగాను. నిన్న మా ఫ్రెండ్ నిశ్చితార్థం. అందుకోసం వచ్చాను''

''మీరు మా యింట్లోనే దిగుండాల్సింది''

''థ్యాంక్సండీ. ఫర్వాలేదు'' అన్నాడు.

'కృష్ణ చాలా అందంగా ఉన్నాడు. హైదరాబాదులో ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో మంచి ఉద్యోగం చేస్తున్నాడు. ఈ సంబంధం కుదిరితే తను అదృష్టవంతురాలే' అనుకుంది

**సి.ఎన్.చంద్రశేఖర్**

సునంద.

'సునంద అందంగా ఉంది. పైగా ఉద్యోగం ఉంది. తను మొదటినుండీ ఉద్యోగం చేస్తున్న అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలనుకొన్నాడు. అయితే పద్మజలో కనిపించిన నిర్మలత్వం, అమాయకత్వం ఈమెలో కనిపించడం లేదు. జాబ్ టెన్షన్స్ వల్ల కావొచ్చు' అనుకొన్నాడు కృష్ణ.

''రామయ్యా రెండు కూల్‌డ్రింక్స్ తీసుకురా'' అటెండరుతో చెప్పింది సునంద. కొంతసేపు ఇద్దరూ తమ తమ కుటుంబ విషయాల గురించి మాట్లాడుకొన్నారు.

''మరి నేను వస్తానండీ'' అన్నాడు కృష్ణ కొంతసేపటి తర్వాత.

''ఉండండి. కూల్‌డ్రింక్స్ చెప్తాను'' అంటూ బయటకు వెళ్ళింది.

ఇంతలో ఇద్దరు ఆమె ప్రక్క సీటు దగ్గరికి వచ్చారు. ఒకతను సీట్లో కూర్చుంటూ 'నేను వారం రోజులుగా మీరు చెప్పిన సీట్లలో కూర్చుని పనిచేస్తూనే ఉన్నాను కదా. ఇప్పుడు నా సీటులో పని పేరుకుపోయి వుంది. మేడమ్ ఎటూ ఖాళీగానే ఉన్నారు కదా. ఆమెనడిగి ఈరోజు ఆ సీటులో వేయండి'' అన్నాడు.

''ఆవిడ ఒప్పుకొంటే ఇక బాధేముంది? ప్రతి విషయానికీ గొడవే కదా ఆమెతో''

''అలా అని చేసేవాడినే సతాయిస్తే ఎలా? ఇక మీదట మేమూ ఆమెలా అన్నిటికీ 'నో' అంటూ ఉంటాం. అదే మంచి పద్ధతిలా ఉంది. మీరు యిక మా జోలికి రారు. మాకూ ఏ రిస్కూ వుండదు''

''ఈ అక్కౌంటెంటు పోస్టుకంటే అటెండరు పోస్టుమేలు'' తనలో తనే గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు రెండో అతను. వాళ్ళు సునంద గురించే మాట్లాడుకొంటున్నారని అర్థమైంది కృష్ణకు. తనను ఓ కస్టమర్ అనుకొన్నట్టులా ఉంది.

రెండు నిమిషాల తర్వాత సునంద వచ్చింది. వెనకే ఓ కుర్రాడు కూల్‌డ్రింక్సు తెచ్చాడు. కూల్‌డ్రింక్ తాగాక ఆమె వద్ద నుంచి సెలవు తీసుకొన్నాడు. తమ ఇంటికి రమ్మని ఆహ్వానించింది సునంద. అయితే ఈసారి టైము లేదని, మరోసారి తప్పకుండా వస్తానని చెప్పాడు కృష్ణ. నిజానికి ఆమె ఇంటికి వెళ్ళి ఆమె తల్లిదండ్రులతో మాట్లాడాలనే అనుకొన్నాడు మొదట. కాని ఆమె గురించి ఆమె కొలీగ్స్ మాటలు విన్నాక అతనికి వెళ్ళాలనిపించలేదు. అయితే తన ప్రయాణం వాయిదా వేసుకొని సునంద గురించి విచారించాడు.

★ ★ ★

మరుసటి రోజు ట్రైనుకు బయలు దేరే ముందు పేపరు, పెన్ను తీసుకొని సునందకు ఉత్తరం రాయసాగాడు.

సునందగారికి,

మిమ్మల్ని చూడటానికి మీ ఆఫీసుకు వచ్చినప్పుడు చాలా ఆదరం చూపించారు. థాంక్యూ వెరీమచ్.

నేను అక్కడికి వచ్చినప్పుడు మీ కొలీగ్స్ మీ గురించి అన్న మాటలు విన్నాను. అవి నన్ను ఆలోచింపజేశాయి. కానీ తొందరపడకూడదని, మీ గురించి పూర్తిగా తెలుసుకోవాలని నా ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నాను. మీ గురించి నేను విన్నవి నాకు ఆశ్చర్యాన్ని, బాధను కలిగించాయి.

మీరు ఆఫీసుకు ఒక్కరోజు కూడా టైముకు రారని, సీట్లో కూర్చుని పనిచేయరని, వేరే పనైనా అప్పజెబితే ఖాళీగా ఉన్నా చేయరని, ప్రతి విషయానికీ గొడవలు పడుతుంటారని, మీ ఆఫీసులో ఎవరికీ మీమీద మంచి అభిప్రాయం లేదని, చివరికి మీ లేడీ కొలీగ్స్‌తో కూడా మీకు సరిపడదని తెలిసింది.

మనం అందరి దగ్గర మంచి పేరు తెచ్చుకోలేము. అందర్నీ మెప్పించడమూ కష్టం. కానీ మీరు పనిచేసే ఆఫీసులో ఇంత మందిచేత అలా అనిపించుకోవడమంటే తప్పు మీలోనే ఉంది.

నేను మీతో మాట్లాడినరోజు మధ్యాహ్నం మూడు గంటలకు మీరు బ్యాంకు వదలగా చూశాను. ఈరోజు రెండు గంటలకు మీ యింటికి ఫోన్ చేస్తే మీరు నిద్రపోతున్నారని మీ అమ్మగారు చెప్పారు. ఈరోజు మీరు లీవు పెట్టలేదు. మరి ఆఫీసు టైంలో మీకు అసలు నిద్రెలా పడుతుందో నాకర్థం కావటం లేదు. ఎవరూ అడగటం లేదు కదా అని క్రమశిక్షణ లేకుండా ఉండటం నాకు నచ్చదు. మన అంతరాత్మే మనకు బాస్. దానికి జవాబు చెప్పగలిగినప్పుడు మనం చాలా క్రమశిక్షణగా ఉన్నట్లు అర్థం. దాన్ని నిద్ర పుచ్చితే మనం మనుషులమే కాము.


ఉద్యోగస్థురాలయిన భార్య ఉంటే జీవితం సాఫీగా గడచిపోతుందని ఆశించాను కానీ నా భార్య పనే చేయకుండా తీసుకొచ్చే జీతం నాకు ప్రియం కాదు. అది మనకు మంచి చేయదు కూడా. మేము చిన్నప్పట్నుంచీ బాధ్యతాయుతంగా పెరిగిన వాళ్ళము. ఎప్పుడూ ఎవరిచేతా ఒక మాట కూడా పడలేదు. అటువంటిది నాకు కాబోయే భార్య ఇంతమంది చేత చీదరింపబడుతుంటే ఎలా మనశ్శాంతిగా ఉండగలను? ఇటువంటి నెగటివ్ మెంటాలిటీ ఉన్న మీరు మా అమ్మతో, నాన్నతో, చెల్లితో సఖ్యతగా ఎలా ఉండగలరు? అందుకే నేను మీ సంబంధాన్ని డ్రాప్ చేసుకొంటున్నాను.

ఈ సంబంధం తప్పిపోవడం మీ అదృష్టమో, నా అదృష్టమో తెలియదుగాని మీరు మారితే మాత్రం మీతో ఉన్న వారందరూ అదృష్టవంతులవుతారు. వెయ్యి రూపాయలకే రోజంతా కష్టపడేవాళ్ళు ఎందరో ఉన్నారు. వారికంటే పదిరెట్లు ఎక్కువ జీతం తీసుకొంటున్న మీరు వారి కష్టంలో సగమైనా పనిచెయ్యండి. నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుందనే నానుడి మీకు తెలియంది కాదు. శ్రద్ధా, సహనం గురించి మీ వ్రేలి ఉంగరంపై ఉన్న సాయిబాబా ఎంతగానో చెప్పేవారు. సంస్థ బాగుంటేనే మీరూ బాగుంటారన్న నిజం తెలుసుకోండి.

-కృష్ణ

ఉత్తరం మడచి కవరులో వుంచి పైన సునంద అడ్రసు రాశాడు. ఉత్తరాన్ని జేబులో పెట్టుకొన్నాడు దారిలో పోస్టు చెయ్యడానికి. తర్వాత శేఖర్ తల్లిదండ్రులకు నమస్కారం చేసి బయలుదేరాడు.

''మళ్ళీ ఎప్పుడు వస్తారు మా ఊరికి'' పద్మజ అడిగింది.




''దేవుడు దయతలిస్తే తొందరలోనే''

ట్రైను ఎక్కబోయే ముందు శేఖర్‌తో-

''నేను మీ చెల్లెల్ని కళ్ళకద్దుకోవాలనుకొంటున్నాను'' అన్నాడు కృష్ణ.

అర్థం కానట్టు చూశాడు శేఖర్.

''అదీ మీ అందరికీ ఇష్టం అయితేనే'' అప్పుడర్థమైంది శేఖర్‌కు. కృష్ణ చేతిని గట్టిగా నొక్కుతూ ''మేము చాలా అదృష్టవంతులం'' అన్నాడు ఆనందంగా.